క్లుప్తంగా

వేడుకగా పల్లకీ ఉత్సవం

చిత్తూరు రూరల్(కాణిపాకం): శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని చిత్తూరు నగరంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో మంగళవారం పల్లకి ఉత్సవం వేడుకగా నిర్వహించారు. ఉదయం అభిషేక పూజలు చేసి విశేషంగా అలంకరించారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. రాత్రి స్వామి వారు పుణ్యకోటి విమానంలో విహరిచారు. భక్తులకు అభయమిస్తూ, నగరవీధుల్లో ఊరేగారు. భక్తులు అడుగడుగునా హారతులు పట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

గ్రామ వలంటీర్ల రాజీనామా



కీరమందలో కార్యదర్శికి రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

బంగారుపాళెం: టీడీపీ నాయకుల వేధింపులతో మండలంలోని గ్రామ వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. మండలంలోని చీకూరుపల్లె, గుండ్లకట్టమంచి, జిల్లేడుపల్లె, శెట్టేరి, కీరమంద, మొగిలి సచివాలయాల పరిధిలో పలువురు వలంటీర్లు రాజీనామా పత్రాలను సంబంధిత గ్రామ కార్యదర్శులకు అందజేశారు. ఎన్నికల కోడ్ పేరుతో టీడీపీ, జగసేన పార్టీలు వలంటీర్లపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ రాజీనామా చేసినట్లు వెల్లడించారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



మాట్లాడుతున్న ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డి

గుడిపాల: తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్య ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలన్నారు. ప్రభుత్వం నుంచి తాగునీటి సమస్య ఉన్నట్లయితే వెంటనే ఆ గ్రామాల్లో బోర్లు వేసి తాగునీటిని అందజేస్తామన్నారు. డాక్టర్ సంధ్య మాట్లాడుతూ మండే ఎండల్లో ఎవరూ ఎక్కువగా బయట తిరగకూడదన్నారు. ముఖ్యంగా పిల్లలకు సెలవులు ప్రకటించడంతో ఇంట్లోనే ఉండే విధంగా వారి తల్లిదండ్రులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామాల్లోనే వైద్యసేవలు అందుతున్నాయని ఎండవేడిమి ఎక్కువ అనిపించినట్లయితే ఓఆర్ఎస్ ప్యాకెట్లను వినియోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ రమ్య, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

26 నుంచి గరికపాటి ప్రవచనాలు

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరులో ఈనెల 26వ తేదీ నుంచి మూడురోజుల పాటు ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు ప్రవచన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. నగరంలోని నాగయ్య కళాక్షేత్రంలో తగిన ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. భక్త చింతామణి శతకంపై ప్రవచించనున్నట్లు తెలిపారు.

నేడు చెర్లోపల్లిలో ఎన్నికల ప్రచారం

చిత్తూరు రూరల్(కాణిపాకం): చిత్తూరు మండలం చెర్లోపల్లి పంచాయతీలో బుధవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానంద రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు మండల నాయకులు తెలిపారు. ఉదయం 6 గంటలకు కొత్తూరు శివాలయంలో పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభిస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు కమ్మపల్లి, ఏనుగుండ్ల పల్లిలో ప్రచారం జరుగుతుందన్నారు.

ఆంగ్ల భాషా దినోత్సవం



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్

నగరి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల భాషా దినోత్సవాన్ని మంగళవారం ఆంగ్ల విభాగం వారు ఘనంగా నిర్వహించారు. ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ ఎం. పంకజ స్వాగతోపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమైంది. అధ్యాపకులు డాక్టర్ ఎం.రేవతి ఆంగ్ల భాషా దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం సభాధ్యక్షులు డాక్టర్ ఆర్.వేణుగోపాల్ మాట్లాడుతూ షేక్స్పియర్‌కు ఉన్న అసమాన భాషా ప్రావీణ్యాన్ని కొనియాడారు. షేక్స్పియర్ వినియోగించిన గొప్ప పదజాలం, అసమానమైన తెలివి, మానవ స్థితిగతులపై యుగాలుగా ప్రతిధ్వనిస్తూనే ఉందని చెప్పారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.భాస్కర్ రాజు మాట్లాడుతూ నేటి ప్రపంచీకరణ నేపథ్యంలో ఆంగ్ల భాషా నైపుణ్యాలకు అత్యంత ప్రాముఖ్యత ఉందని చెప్పారు. ఇంగ్లీషులో ప్రావీణ్యం ఉన్న వారికి అవకాశాలు అధికంగా ఉంటాయని చెప్పారు.

తవణంపల్లె: ప్రచారం చేస్తున్న పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్, ఎంపీ రెడ్డెప్ప, అంబేడ్కర్‌కు నివాళి అర్పిస్తున్న సునీల్‌కుమార్, చిత్తూరు: ఎన్నికల ప్రచారంలో చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి, ట్రాక్టర్ నడుపుతున్న విజయానందరెడ్డి









జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

- పూతలపట్టు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్
- టీడీపీకి ఓటేస్తే అవినీతికి బలైనట్లే
- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి
- కుర్చివేడులో జోరుగా ఎన్నికల ప్రచారం

తవణంపల్లె: రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి మహిళా పక్షపాతి జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామని, పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప కోరారు. వారు మంగళవారం మండలంలోని మత్యం పంచాయతీ, తవణంపల్లె, ఎగువ తవణంపల్లె పంచాయతీల్లోని గ్రామాల్లో తిరిగి ప్రచారం చేశారు. మత్యం పంచాయతీలోని గ్రామాల్లో మండల పార్టీ ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారికి స్థానిక నాయకులు శరత్‌రెడ్డి, సతీష్ రెడ్డి, శివ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పకు ఘన స్వాగతం పలికారు. యువకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, వృద్ధులు సైతం వైఎస్సార్‌సీపీ జెండాను చేతబూని ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొన్నారు. మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని, ఎన్నికల తర్వాత ఎమ్మెల్యే, ఎంపీగా మళ్లీ వచ్చి స్థానిక సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎగువ మత్యం చర్చిలో మత పెద్దలు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జి జి.ప్రకాష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు హరిరెడ్డి, ఎంపీపీ ప్రతాప్‌సుందర్‌రాయల్ రెడ్డి, శరత్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, సతీష్‌రెడ్డి, వసంతరెడ్డి, శివ, జగన్నాథరెడ్డి, హరికృష్ణారెడ్డి, మధుకుమార్, రమణారెడ్డి, పరమేశ్వరరెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, కరీం, బాబీరెడ్డి, కిషోర్ రెడ్డి, రవిరెడ్డి, మోహన్‌రెడ్డి, దూర్వాసులు రెడ్డి, సుజిత్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, తేజారెడ్డి, స్వరూప్‌రెడ్డి, హవిష్ రెడ్డి, షణ్ముగం, పర దేశి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





గుడిపాల : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎంసీ విజయానందరెడ్డి, తవణంపల్లె: మాట్లాడుతున్న డాక్టర్ సునీల్ కుమార్, పక్కన ఎంపీ రెడ్డెప్ప

ఫ్యాను గుర్తుకు ఓటేస్తేనే సంక్షేమాభివృద్ధి

చిత్తూరు రూరల్(కాణిపాకం): సంక్షేమ పాలన కావాలంటే ఫ్యాను గుర్తుకు ఓటేయాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి స్పష్టం చేశారు. చిత్తూరు మండలం కుర్చివేడు పంచాయతీలో మంగళవారం జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఆయన గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. కరపత్రాలు అందిస్తూ మళ్లీ ఇలాంటి పాలన రావాలంటే జగనన్నను సీఎంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. టీడీపీ ఐదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలకు ప్రజలు బలైపోయారని గుర్తుచేశారు. మట్టి పేరుతో ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టేశారని పేర్కొన్నారు. అరకొర పథకాలను తమ్ముళ్లే మింగేశారని ఆరోపించారు. దీంతో ప్రభుత్వ పథకాలు అర్హులకు దక్కలేదని వివరించారు. ఈ ఐదేళ్ల పాలనలో అర్హుల ఇంటికే ప్రభుత్వ పథకాలు అందాయన్నారు. పార్టీలు, కులాలు చూడకుండా సంక్షేమ ఫలాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ సర్కారేనని చెప్పారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన ఘనత జగనన్నకే దక్కిందని గుర్తుచేశారు. మన బిడ్డల భవిష్యత్తు కోసం జగనన్న అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలను మారుమూల పల్లెకు తీసుకొచ్చి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని వివరించారు. మహిళలకు ఆర్థికంగా అండగా నిలబడి మహిళాపక్షపాతిగా జగనన్న ముద్ర వేసుకున్నారని చెప్పారు. ఈ కారణంగానే మహిళలంతా జగనన్నకు అండగా నిలుస్తున్నారని వివరించారు. గతంలో డ్వాక్రా మహిళలను రుణమాఫీ పేరుతో చంద్రబాబు మోసం చేశారని గుర్తుచేశారు. టీడీపీకి ఓటేస్తే రాష్ట్ర ప్రజలకు గుండు కొట్టించడంతోపాటు మహిళలను అప్పులపాలు చేయడం ఖాయమని చెప్పారు. ప్రచారానికి దళితులంతా స్వచ్ఛందంగా తరలివస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమాభివృద్ధి ప్రభుత్వాన్ని గెలిపించుకోవడం కోసం అందరూ ఫ్యాను గుర్తుపై ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.ఎస్ బాబునాయుడు, మండల కన్వీనర్ త్యాగరాజులు, నాయకులు అమరనాథ్‌రెడ్డి, సంపత్, గోవిందనాయుడు, రేచర్ల ప్రవీణ్‌నాయుడు, రవినాయుడు, సూరినాయుడు, రాజేంద్ర, జయచంద్ర, అరవింద్, సుదర్శన్, ఏపీ రమేష్, వేలుస్వామి, దిలీప్, పాండి, స్టాండ్లీ, భాస్కర్, జయరాం, పరాందమాయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ నడుపుతూ..

చిత్తూరు రూరల్(కాణిపాకం): చిత్తూరు మండలం కుర్చివేడు పంచాయతీలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి రైతు బిడ్డగా కనిపించారు. ట్రాక్టర్ ఎక్కి ఊరంతా తిరిగారు. ఆయన వెనుక మరో ఐదుగురు రైతులు ట్రాక్టర్‌ను నడుపుతూ వెళ్లారు. ఆయన వారితో ముచ్చటిస్తూ జగనన్న వచ్చాక రైతు సేవలు ఎలా ఉన్నాయని అడిగారు. రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయానికి కావాల్సిన ఎరువులు దొరుకుతున్నాయని, అన్ని రకాల సేవలు అందుబాటులోనే ఉన్నాయని రైతులు ఆయనకు వివరించారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటువేయండి

చిత్తూరు కార్పొరేషన్: ప్రజా సంక్షేమం అందించే ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. నగర పరిధిలోని పలు డివిజన్లలో వారు మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఎన్నికల కరపత్రాలను ఇంటింటికీ పంచిపెట్టి ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు. మిట్టూరు కార్పొరేటర్ ఉన్ని, బజారువీధిలో నాయకులు వెంకటేష్, సీతాపతి, తిమ్మసముద్రంలో నాయకులు శివారెడ్డి, గంగనపల్లెలో నాయకులు ప్రచారం చేశారు. స్థానిక 19వ డివిజన్‌లో 128వ బూత్ టీడీపీ ఇన్‌చార్జి బాలాజీ వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాయల్‌కుట్టి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధికి ఓటేద్దాం

గుడిపాల: రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే జగనన్నకు మరోసారి ఆశీర్వదించండని వైఎస్సార్‌సీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంసీ విజయానందరెడ్డి అన్నారు. మండలంలోని నంగమంగళం, మంది క్రిష్ణాపురం పంచాయతీలో మంగళవారం స్థానిక సర్పంచ్ జయకోడి, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో చేసి చూపించారని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికీ ఏదో విధంగా మేలు చేశారని గుర్తుచేశారు. జగనన్న ప్రభుత్వంలో లబ్ధి పొందిన కుటుంబాలన్నీ మరోసారి ఫ్యాను గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలన్నారు. ఎన్నికల హామీలను 99శాతం అమలుచేసి పేదల ఆర్థిక స్థితిగతులను మార్చారని గుర్తుచేశారు. ఏ గ్రామానికి వెళ్లిన ఆడపడుచులు, వృద్ధులు, దివ్యాంగులు జగనన్నకు అండగా ఉన్నారని స్పష్టం చేశారు. చంద్రబాబు మాయమాటలను ఎవరూ నమ్మడం లేదని, 2014లో రుణమాఫీ పేరిట నట్టేట ముంచారని గుర్తుచేశారు. అమ్మ ఒడి, దశలవారీగా పింఛన్‌పెంపు, వైఎస్సార్ ఆసరా, చేయూత, చేదోడు, విద్యాదీవెన, వసతి దీవెనలతో పాటు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, వడ్డీలేని రుణాలతోపాటు అనేక పథకాలను వైఎస్సార్ ప్రభుత్వంలో లబ్ధిదారులకు అందజేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ రమ్య, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, కలైఅరసి, మధుసూదన్‌రెడ్డి, రజనీకాంత్, శిలంబరసన్, ప్రసాద్, మధుసూదన్‌రాయల్, రవీంద్రారెడ్డి, వెంకటేష్‌రెడ్డి, జయరామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.









చిత్తూరు: మిట్టూరులో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ఉన్ని, బజారువీధిలో నాయకులు వెంకటేష్, సీతాపతి ప్రచారం, తిమ్మసముద్రంలో మహిళను ఓటడుగుతున్న శివారెడ్డి, తవణంపల్లె: ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప

అర్ధగిరి క్షేత్రంలో చైత్ర పౌర్ణమి వేడుకలు



అర్ధగిరి క్షేత్రంలో సుదర్శన హోమం నిర్వహిస్తున్న అర్చకులు



ప్రాకారోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

తవణంపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్ధగిరి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం పౌర్ణమి వేడులకు ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు స్వామికి అభిషేకం, పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యం సమర్పించారు. స్వామికి ప్రత్యేక అలంకరణ చేసిన తర్వాత వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పౌర్ణమి వేడుకలను తిలకించడానికి విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాదాలు పంపిణీ చేశారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం

పౌర్ణమి సందర్భంగా ఆలయంలోని మండపంలో అర్చకులు సుదర్శన హోమాన్ని భక్తిప్రపత్తులతో నిర్వహించారు. అర్చకులు కలశ పూజ చేసి కలశారాధన చేశారు. అర్చకులు హోమం నిర్వహించి వేద మంత్రోచ్ఛరణ చేశారు. పూర్ణాహుతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రిలో ప్రాకారోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలను తిలకించడానికి విచ్చేసిన భక్తుల కాలక్షేపం కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈఓ హనుమంతురావు ఆలయంలో వేడుకలను పర్యవేక్షించారు.





మహారాజరాణి అలంకారంలో గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి, మూలవిరాట్

ఘనంగా చిత్రపౌర్ణమి వేడుకలు

గుడిపాల: మండలంలోని 197రామాపురంలో వెలసి ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో మంగళవారం చిత్రపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5గంటలకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి కాకడి హారతి దీపారాధన చేశారు. స్వామి వారికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం 12గంటలకు భక్తులందరికీ అన్నదానం చేశారు. సాయంత్రం చంద్రపూజ, కలశపూజ, అష్టోత్తర శత నామావళి పూజా కార్యక్రమంతో ఉత్సవమూర్తులైన గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారికి విశేషాలంకరణతో అలంకరించి మహారాజ రాణి అలంకారంలో పుష్ప పల్లకిసేవలో రామాపురం గ్రామవీధుల్లో భక్తులందరికీ దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బ్రహ్మయ్య భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

పూతలపట్టులో 2 నామినేషన్ల దాఖలు

పూతలపట్టు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మంగళవారం పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థికి 2 నామినేషన్లు దాఖలైనట్లు ఆర్వో చిన్నయ్య ఓ ప్రకటనలో తెలిపారు. విడుదలై చిరుకైగల్ కచ్చి పార్టీ తరఫున కె.సంతోష్‌కుమార్ 1, ఇండిపెండెంట్‌గా ఎంవి.విజయ్‌భాస్కర్ 1 నామినేషన్లు వేసినట్లు తెలిపారు. 25వ తేదీ నామినేషన్లకు చివరి తేదని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 25వ తేదీలోపు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చని తెలిపారు.





నామినేషన్ అందజేస్తున్న వీసీకే పార్టీ అభ్యర్థి సంతోష్‌కుమార్, స్వతంత్ర అభ్యర్థి విజయభాస్కర్

గ్రామాల్లో ఇంటి వద్దకే వైద్యసేవలు

ఐరాల: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా అందిస్తున్న మెరుగైన వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ పూర్ణలత అన్నారు. మండలంలోని వీఎస్.అగ్రహారంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహనంలో డాక్టర్ 70 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేశారు. ఇళ్లకే పరిమితమైన రోగుల ఇళ్ల వద్దకే వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని మందులు అందజేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. డాక్టర్ మాట్లాడుతూ గర్భిణులు తప్పనిసరిగా బీపీ, మధుమేహం, థైరాయిడ్, రక్తహీనత పరీక్షలు క్రమం తప్పకుండా చేసుకోవాలని సూచించారు. వడదెబ్బకు గురికాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కొత్తపల్లెలో వైద్య సేవలు

యాదమరి(బంగారుపాళెం): మండలంలోని కొత్తపల్లెలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్, 104 సంచార వైద్య సేవలను సీహెచ్ఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి నెలా నిర్దేశించిన రోజుల్లో గ్రామాలకు ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా డాక్టర్లు, వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. దీర్ఘకాలిక వ్యాధులైన షుగరు, బీపీ, థైరాయిడ్ వంటి జబ్బులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



ఐరాల: వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య బృందం

మండు వేసవిలో మంచు దుప్పటి





గత కొన్ని రోజులుగా చిత్తూరు నగర, మండల వ్యాప్తంగా ఎండలు దారెత్తిస్తున్నాయి. ఎండలకు జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అయితే ఈ మండు వేసవిలోనూ మంగళవారం మండల వ్యాప్తంగా మంచు దుప్పటి రోడ్లను కమ్మేసింది. దీంతో రాకపోకలకు కూడా వాహనచోదకులు ఇబ్బందిపడ్డారు. ఉదయం 8 గంటలవుతున్నా మంచు వీడలేదు. పొలాలు, బావులు, కాలువలపై ఇలా మంచు కమ్మేయడంతో ఎండ తీవ్రత పెరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు.

–చిత్తూరు రూరల్(కాణిపాకం)

ఘనంగా వరదరాజస్వామి గ్రామోత్సవం

కాణిపాకం: కాణిపాకంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజస్వామి ఆలయంలో మంగళవారం వరదరాజుల స్వామి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రభపై ఆశీనులు చేశారు. అనంతరం గ్రామోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గ్రామోత్సవంలో స్వామి వారు